11న శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 17వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 11వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జూలై 11న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా జూలై 10న సోమవారం సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

2,193 మందికి రూ.70,82,237 లబ్ధి : కలెక్టర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - సత్యవేడు: శనివారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు అధ్యక్షతన రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ వెంకటరమణ, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదమూలం, వ్యవసాయశాఖ కోడింగ్ డిడిఎ మల్లికార్జున పాల్గొన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ అభివద్ధి కళ్లారా చూపించిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనిసత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదమూలం అన్నారు. పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు సంబంధించిన పరిహారాన్ని సకాలంలో బాధిత రైతులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్‌నొక్కి జమ చేశారని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కలెక్టర్ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ రైతులు నిర్వీర్యం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పేరుగాంచినందువల్ల ప్రపంచానికి ఆహారం అందించేటట్టు రైతులు ఎదగాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు నిర్వీర్యం అయితే ఆహార భద్రతకు ముప్పు వాటిలో అవకాశాలు ఉందని ఆయన స్పష్టం చేశారు. దీంతోపాటు ప్రతి ఆర్‌బికెలో వ్యవసాయ అసిస్టెంట్లను నియమించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, బయట మార్కెట్లో విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని కలెక్టర్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ వెంకటరమణ సంయుక్తంగా వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకానికి సంబంధించి జిల్లాస్థాయిలో 2193 మంది లబ్ధిదారులకు 70,82,237 రూపాయల మెగా చెక్కును అందించారు. ఏడిఏలు రమేష్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, నాగార్జున సాగర్, స్థానిక వ్యవసాయశాఖ ఏడి సుబ్రహ్మణ్యం, స్థానిక ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్‌రెడ్డి, జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల్ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, ఎస్సై పురుషోత్తం రెడ్డి, తహశీల్దార్ షేక్ జరీనా, ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవోలు మురళి, సుబ్బారావు, తహశీల్దార్లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

క'రెంట్'కష్టాలు

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అది చంద్రగిరి నియోజకవర్గంలోని భీమవరం గ్రామం ఓ రచ్చబండ వద్ద అడవికి మేకల తోలి కెళ్ళి అప్పుడే ఇంటికి వచ్చి, కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఆ రచ్చబండ వద్ద నాగప్ప కూర్చొని ఉన్నాడు. సమీపంలోని ఏ రంగంపేట వద్ద హోటల్‌లో పనిచేస్తున్న సుబ్బయ్య అటుగా వెళ తున్నాడు. అతన్ని చూసి నాగప్ప ఏరా సుబ్బీగా... మూడు రోజులుగా కనిపించట్లేదు... రాత్రి 8 గంటలకు మీ ఇంటికి వస్తే కూడా దీపాలని ఆరిపోయి ఉన్నారు ఏంటి కథ. ఎక్కడికి వెళ్ళావ్ ఏంటి... అంటూ పలకరించాడు. కథలేమి ఉంటాయి నాగమామ. పనికాడనుండి ఇప్పుడే వస్తా ఉండ. కొన్ని రోజులుగా పెందలకాడే పడుకునేస్తున్నావ్ మామ. అందుకే దీపాలన్నీ ఆరిపేస్తున్నాం. ఇంట్లోనే ఉన్నాను తెలిసి ఉంటే బయట వచ్చి ఉంటా అని సమాధానం ఇచ్చాడు. అదేందిరా అంత పెందలాకాడే పడుకుంటావా.., ఏం చెప్పేది మామ నేను పగలంతా కష్టపడితే రోజుకు 300 రూపాయలు కూలీ కూడా రావడం లేదు. నెలకు పదివేల మించి సంపాదించలేకపోతున్నాం. ఆ వచ్చిన డబ్బుని పిల్లలు స్కూల్ ఫీజులుకి, పుస్తకాలకి, తిండికే సరిపోవటం లేదు. ఇది చాలుదన్నట్టు రెండు లైట్లు ఒక ఫ్యాన్ ఉన్న మా ఇంటికి గత మూడు నెలలుగా కరెంట్ బిల్లు రూ.1000లు దాటిపోతుంది. ఇంతకుముందు నెలకు రూ.200, 250లు వచ్చేది. ఒకసారిగా నాలుగు రెట్లు పెరిగిపోతే ఎలా భరించేది మామ. అందుకే పొద్దుగూకంగానే పడుకునేస్తూ, లైట్ల అరిపిస్తే కాస్త బిల్ అన్న తగ్గుతుందని మామ అంతే. అవును రా సుబ్బుగా మా ఇంట్లో అయితే రోజు గొడవే. సాయంత్రం పూట కాసేపు టీవీ చూద్దామంటే, నా కొడుకు కోడలు మధ్య ఒకటే గొడవే. కరెంట్ ఛార్జ్ ఎంత వస్తుంది ఏది ఎంత వాడాలో తెలియటం లేదా అంటే కలుసుకుంటున్నారు. ఏం గవర్నమెంట్ ఏమో... మనకేమైనా చేస్తుందనుకుంటే.... మన దగ్గరే పిండేస్తున్నారు. అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు నాగప్ప. ఈ సంభాషణ అంతా అదే రచ్చ పైన కూర్చొని ఉంటున్న చిన్నస్వామి స్పందిస్తూ.... చాల్లే మామ బామ్మర్ది సంబడాలు... మీ ఇంట్లోకి మాత్రమే కాదు ఇది... కరెంట్ బిల్లు సమిసే ప్రతి ఇంట్లోనే ఉంది. ఈ కరెంటు వల్ల ఇంట్లోకి వెలుగు వస్తుంది అనుకుంటే.... ఆ బిల్లు చెల్లించేందుకు... బతుకులే చీకటమయం అయ్యేలా ఉన్నాయంటూ ఆక్రోసం వెళ్లగొక్కాడు.

నిజమే కదా... ఇది సుబ్బయ్య, నాగప్ప, చిన్నస్వామి, ఇళ్లలోన.... భీమవరం అంటే ఒక ఊరుకో సంబంధించిన సమస్య కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులు గత మూడు నెలలుగా ఎదుర్కొంటున్న సమస్య. ప్రస్తుతం వినియోగదారులు రాష్ట్రంలో కరెంటు కష్టాలను అనుభవిస్తున్నారు. మినిమం చార్జి రూ.75లు వచ్చే అత్యంత నిరుపేద కుటుంబాలకు సైతం ఐదు, ఆరు వందల రూపాయలు కరెంట్ బిల్లులు వేస్తుండడం బాధాకరం. ఏప్రిల్ నెల కరెంట్ బిల్లు ఎక్కువ వస్తే వ్యాసవి వల్ల వచ్చిందేమో అనుకోని సర్దుకున్నారు. తిరిగి జూన్లో కూడా అలాగ వస్తే అవాకయ్యారు. వినియోగదారులు స్పందించి రోడ్డుపైకి వచ్చారు. అయినా డిస్కం ముందుగా వ్యవహరిస్తూ జూలై నెలలో కూడా మరింత భారాన్ని మోపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించాల్సిన ప్రభుత్వాలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన పాలకులు. ప్రజల భారాలు వేయడం శోచనీయం. మరీ విచిత్రంగా ఏడు, ఎనిమిది సంవత్సరాలకు ముందు వాడిన విద్యుత్‌కు ఇప్పుడు, అరియర్స్ , ట్రూఅఫ్ చార్జీలు, ఇతరాత్రా పేరుతో భారాలు మోపడం గమనార్హం. వినియోగదారులకు రక్షణగా ఉంటూ, యాజమాన్యానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన విద్యుత్ నియంత్రణ మండలి చోద్యం చూస్తూ ఉండడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీలు, విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

టీటీడీ వెబ్‌సైట్‌లో ఆలయాల సమాచారం

జేఈవో వీరబ్రహ్మం

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): టీటీడీ వెబ్సైట్లో స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాల సమాచారం అప్లోడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆలయాల డెప్యూటీ ఈవోలు ఇతర అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయాల సందర్శనకు వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఆయా ఆలయాల స్థల పురాణం, దూరం, వీటికి సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఆలయాల విశిష్టతపై వివిధ బాషల్లో సంక్షిప్త సమాచారం పొందుపరచాలన్నారు. ఇందుకోసం ఐటీ, పిఆర్వో విభాగాలతో సమన్వయం చేసుకుని త్వరలో వెబ్సైట్లో ఆలయాల సమాచారం, సేవలు, దర్శన వేళలు ఆలయాల్లో భక్తులకు ఉన్న సదుపాయాలు తదితర విషయాలన్నీ పొందుపరచాలని వీరబ్రహ్మం సూచించారు. ఎస్వీ బీసీతో సమన్వయం చేసుకుని ఆలయాల సమాచారానికి సంబంధించిన ప్రోమోలు విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆలయంలో ఉభయ దారులను ప్రోత్సహించేలా చూడాలన్నారు. భక్తుల కనీస అవసరాలైన తాగునీరు, మరుగుదొడ్లు చక్కగా నిర్వహించాలన్నారు. నగరి, నారాయణవనం, బుగ్గ ఆలయాలకు టూరిజం బస్సులు వచ్చేలా ఆయా అధికారులతో చర్చించాలని ఆయన చెప్పారు. రిషికేష్, కురుక్షేత్ర, కన్యాకుమారి ఆలయాల అధికారులు కూడా ఆయా రాష్ట్రాల టూరిజం అధికారులతో మాట్లాడి ఆలయాల ప్రాశస్త్యాన్ని తెలియజేసి యాత్రికుల బస్సులు ఆలయానికి వచ్చేలా చూడాలన్నారు. కొత్తగా నిర్మించిన రంపచోడవరం, సీతంపేట, జమ్ములాంటి ఆలయాల్లో భక్తుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, ఝాన్సీ, వరలక్ష్మి, విజయకుమార్, దేవేంద్రబాబు, రమేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ లక్ష్మణ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రూ.50.40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- నగరి: మండలంలో చేపట్టిన రూ.50.40ః లక్షల అభివద్ధి పనులను మంత్రి ఆర్కేరోజా శనివారం ప్రారంభించారు. బుగ్గఅగ్రహారంలో నాలుగు దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించారు. గ్రామానికి సుదూర ప్రాంతంలో ఉన్న కొండ అంచున అడవిచేను నుంచి 5.5కిలోమీటర్లు పైపులైన్ల ద్వారా బుగ్గఅగ్రహారం వరకు తాగునీటిని అందించారు. ఈ ప్రక్రియకు జలజీవన్ మిషన్, సీఎండీఎఫ్, జిల్లాపరిషత్, మండల పరిషత్ నిధులు కలిపి రూ.34.30 లక్షలు ఖర్చు చేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. అలాగే నగరి పట్టణంలోని వెటర్నరీ ఆస్పత్రి ఆవరణలో రూ.16.10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్రంలో అమలౌతోందన్నారు. ప్రతి చిన్న అంశాన్ని పరిశీలించి మరీ జగనన్న చేపడుతున్నారన్నారు. ఇందుకు జిల్లాకు ఒకటి ఉన్న పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు నేడు నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటుకావడమే సాక్ష్యమన్నారు. ప్రజారోగ్యంతో పాటు, మూగజీవాల ఆరోగ్యానికి కూడా జగనన్నప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీలు భార్గవి, ధీప, పుత్తూరు, చిత్తూరు వెటర్నరీ డీడీలు టి.గోవిందయ్య, మణాళిని, నగరి, పుత్తూరు, నింద్ర ఏడీలు ఆర్.వాసు, ఎస్.గురునాథ్, లక్ష్మీపతి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, పశువైద్యులు కష్ణ, శివమూర్తి హేమకుమార్, చైతన్య, వరప్రసాద్, ల్యాబ్ అసిస్టెంట్ ధీప, నాయకులు చంద్రారెడ్డి, దయానిధి, రవికుమార్, చంద్రకళ, వేలాయుధం, ఆనంద్‌కుమార్, మురుగ, ఎల్లప్పరెడ్డి, సాయిసంధ్యారాణి, తేన్‌మొళి, ప్రకాష్, గోపాలమిత్రలు, పశువైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విస్తృత సమావేశం

నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేడు గన్నవరంలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి ఎం.శేషుబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జెఏసి ఛైర్మన్ ఎవి.నాగేశ్వరరావు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఈ.విజయ్‌కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా జి.చిన్నబాబు (తిరుపతి) ప్రధాన కార్యదర్శిగా : ఎస్.నూర్‌మహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.పవన్‌కుమార్ (ఎన్‌టిఆర్), కోశాధికారిగా ఆర్.రజిని (హెచ్‌ఓడి), ఉపాధ్యక్షులుగా పి.వెంకటసుబ్బయ్య (కడప), వి.సంజీవ్ (గుంటూరు), ఎన్.ఆదినారాయణ (ప్రకాశం), రవి (కర్నూలు), లక్ష్మణరావు (బాపట్ల), కుమార్ (తిరుపతి), శ్రీనివాసరావు (ఎన్‌టిఆర్), సత్యనారాయణ (ఏ.పి సచివాలయం), శ్రీధర్ (తూర్పుగోదావరి), కార్యదర్శులుగా ఎన్.భాగ్యలక్ష్మి (గుంటూరు,హెచ్‌ఓడి), బిహెచ్‌విఎస్‌ఎన్ రాజు (హెచ్‌ఓడి), ఎం.శేషుబాబు (కృష్ణ), టి.రామకృష్ణ (అనకాపల్లి), ఎం. రవిప్రకాష్ (కడప), రమేష్‌బాబు (గుంటూరు), బి. మునిరాజా (తిరుపతి) కమిటీ సభ్యులుగా మరో 35 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

10,11 తేదీలలో

అంగన్వాడీల 36 గంటల ధర్నాకు సహకరించండి

జిల్లా ఎస్పీకి సిఐటియు విజ్ఞప్తి

ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జూలై 10, 11 తేదీలలో తిరుపతి కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన 36 గంటల నిరసన కార్యక్రమానికి సహకరించాలని, నిర్బంధాన్ని ప్రయోగించవద్దని కోరుతూ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి సిఐటియు నేతలు వినతిపత్రం సమర్పించారు. శనివారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఉపాధ్యక్షులు వి.నాగరాజు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్.లక్ష్మిలు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఐసిడీఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్పీకి వివరించారు. ప్రభుత్వ విధానాల వల్ల ధరలు పెరుగుతున్నాయని, వేతనాలు పెరగకపోవడం ఆందోళనకు ప్రధాన కారణంగా ఉందని తెలిపారు. 2017 నుంచి అంగన్వాడీలకు టీఏ బిల్లులు ఇవ్వడం లేదని, 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయమని చెప్పినా ఇంతవరకు రాష్ట్రంలో అమలు కాలేదని తెలిపారు. రకరకాల యాప్ లు తెచ్చి పని భారం పెంచారని వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఆందోళనకు వేలాది మంది మహిళలు వస్తున్న నేపథ్యంలో, వారికి ఇబ్బందులు కలిగించ వద్దని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

జి-20 సమ్మిట్‌లో మేయర్ డాక్టర్ శిరీష

ప్రజాశక్తి- తిరుపతిటౌన్

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషకు అరుదైన గౌరవం లభించింది. గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్‌లో జరుగుతున్న అంతర్జాతీయ అర్బన్ 20 సమ్మిట్‌లో సమ్మిట్‌లో రాష్ట్రం నుంచి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, విశాఖపట్నం మేయర్ హాజరయ్యారు. 70 దేశాలకు చెందిన ప్రతినిధులు, మేయర్లు, అధికారులు పాల్గొన్నారు. ఇందులో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా అహ్మదాబాద్‌లో మేయర్ నివాళి అర్పించారు. శనివారం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ మేయర్ల సదస్సులోనూ.. వైఎస్సార్ సేవలు మరువలేనివని పలు దేశాల మేయర్లు కొనియాడడం గమనార్హం. అహ్మదాబాద్‌లో జీ-20, అర్బన్-20 సమావేశాల్లో వైఎస్ జయంతి వేడుకల్ని మేయర్ శిరీషా ఆధ్వర్యంలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి విశాఖపట్నం మేయర్ హరివెంకట కుమారి సహ భూటాన్, జపాన్ మేయర్లు కూడా ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ మరణాంతర పరిణామాల్ని ఈ సందర్భంగా అక్కడి వారంతా గుర్తు చేసుకున్నారు. సీఎంగా వైఎస్‌తో తమకున్న జ్ఞాపకాల్ని గుర్తుచేసుకున్నారు.

సిపిఎస్ రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతిఘటన పేరుతో భారీ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ కిందికి వచ్చే ఉద్యోగ ఉపాధ్యాయులను అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ ఉద్యోగుల పోరాటానికి యుటిఎఫ్ జిల్లా నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

ఎస్వీ యూనివర్శిటీ క్యాంపస్ ఇంజినీరింగ్‌లో

ముగిసిన ప్లేస్‌మెంట్స్ శిక్షణ

ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న కౌటిల్య సంస్థ ఛైర్మన్ శ్రీధర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీ 'ట్రైనింగ్, ప్లేసెమెంట్ సెల్‌ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ తతీయ సంవత్సర విద్యార్థులకు గత 15రోజుల క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణను కౌటిల్య ఇన్స్టిట్యూషన్' అనే కంపెనీచే ఇవ్వబడింది. ఈకార్యక్రమంలో ఆప్టిట్యూడ్, రీజనింగ్, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ (భావవ్యక్తీకరణ నైపుణ్యాలు)పై నిపుణలచే శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణ ద్వారా బి.టెక్ విద్యార్థులకు త్వరలో జరిగే అన్ని క్యాంపస్ ప్లేసెమెంట్స్ (ఇన్ఫోసిస్, టిసిఎస్, సిటిఎస్, ఇతర)లోని రాత, మౌఖిక పరీక్షలకు ఉపయోగపడుతుంది. వీటితో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగభర్తీ పరీక్షలు (బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్) లాంటి అనేక పోటీ పరీక్షలకు ఈ శిక్షణ చక్కగా ఉపయోగపడుతుంది. ఈసందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్‌విఎస్‌సత్య నారాయణ మాట్లడుతూ ప్రతి సంవత్సరం తమ కాలేజీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యతో పాటు, బి.టెక్ పూర్తి కాగానే కార్పొరేట్ కంపెనీలలో కొలువులకు కావాల్సిన శిక్షణను నిపుణలచే ఇక్కడే ఇప్పిస్తున్నామని తద్వారా, అనేక మంది విద్యార్థులు మంచి ప్లేసెమెంట్స్ సాధిస్తున్నారని తెలిపారు. అలానే విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు, పరిశ్రమకు కావాల్సిన ఆధునిక నైపుణ్యాలపై పట్టు సాదించాలని దీనితో పాటు, విద్యార్థులు నాయకత్వం, సానుకూల దక్పథం వంటి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవడం ద్వారా కెరీర్‌లో మంచి విజయం సాధించవచ్చు అని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్, ప్లేసెమెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ డిఎం.మురళి, కౌటిల్య ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ శ్రీధర్, శిక్షకులు (ట్రైనర్లు) కాలేజీ ప్లేసెమెంట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వర్చువల్ విధానంలో

ఒబెరాయ్ హోటల్‌కు సిఎంచే శంకుస్థాపన

ఏర్పాట్లను పరిశీలించిన జెసి బాలాజీ

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ఈనెల 9న సోమవారం తిరుపతి పట్టణంలో ఒబెరాయ్ హోటల్‌కు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేయనున్నారు. ఈనేపథ్యంలో తిరుపతి జిల్లా జెసి డికే.బాలాజీ ఏర్పాట్లను శనివారం ఉదయం పరిశీలించి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ఒబెరాయ్ గ్రూపు ఆఫ్ హోటల్స్ సంబంధించి కడప జిల్లా గండికోట నుండి వర్చువల్ విధానంలో తిరుపతి పట్టణంలోని ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు - అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హోటల్‌కు కేటాయించబడిన స్థలంకు సంబంధించిన శిలా ఫలకంను ముఖ్యమంత్రి ఆవిష్కరించి శంకుస్థాపన చేయనున్నారని, ఈనేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, పర్యాటకశాఖ ఆర్‌డి రమణప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, పర్యాటక కార్పొరేషన్ డివిఎం గిరిధర్, జిల్లా టూరిజం అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు, రూరల్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల నిర్వాకం

వ్యవసాయ గోదాముల మధ్య మంటలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఆకతాయిల నిర్వాకం వల్ల స్థానిక శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ ఆవరణలో ఉన్న రెండు గోదాముల మధ్య శనివారం మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాల్లోకి పోతే.. వ్యవసాయ గోదాముల చివరన వాడేసిన బ్యానర్లు ఫ్లెక్సీలను నిల్వ ఉంచారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఆకతాయిలు నిప్పు పెట్టారు. దీంతో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గోదాము నెం.2లో రైతులు నిల్వ చేసుకున్న ధాన్యం ఉండగా, గోదాము నెం.3లో రైతు భరోసా కేంద్రం ల్యాబ్ పరికరాలు ఉన్నాయి. అయితే గోదాముల్లోకి మంటలు వ్యాపించే లోపే అదుపు చేయడంతో భారీ నష్టం వాటిల్ల లేదని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

'భగత్ సింగ్ ఉచిత ట్యూషన్' సద్వినియోగం చేసుకోండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: భగత్ సింగ్ ఉచిత ట్యూషన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర, సోము, భాను తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, ఐద్వా, మేక్ మై బేబీ జీనియస్ స్కూలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ ట్యూషన్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం సుందరయ్య నగర్‌లోని ట్యూషన్ సెంటర్‌లో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ట్యూషన్ సెంటర్ ద్వారా పిల్లల్లో ఉన్న ఆలోచనలకు పదును పెట్టే విధంగా విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు ఉపయోగపడేలా స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, ఇంగ్లీష్ తప్పులు లేకుండా చదవడం, రావడం, సబ్జెక్టుల్లో వచ్చిన అనుమానాలు నివృత్తి చేయడం జరుగుతోందన్నారు. రోజూ సాయంత్రం6 నుంచి 8.30గంటల వరకు ట్యూషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 94903 00496 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.



పేదల ఆశాజ్యోతి.. రాజన్న



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వైయస్సార్ కోట్ల మంది గుండెల్లో గుండె చప్పుడు ..పేదల ఆశాజ్యోతి అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి జయంతిని పుత్తూరు బాలికల హైస్కూల్‌లో శనివారం జరిగిన మెగా మెడికల్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వైఎస్ఆర్ రాష్ట్రంలో ప్రజలకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, మంత్రి భర్త ఆర్కే సెల్వమణి, మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయ ప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు వనిత, ఎంపీపీ మునివేలు, భానుమతి, చక్రి, డాక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బస్టాండు సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్‌రెడ్డి చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు చిన్ని సత్యనారాయణ, పోలూరు పద్మ, కౌన్సిలర్లు విజయలక్ష్మి, కొండూరు జనార్దన్, పొన్న ముని ప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు కాళహస్తి బాబురావు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జెట్టి వేణుయాదవ్, వైసీపీ నేతలు అల్లూరు రమేష్ రెడ్డి, చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, శ్రీధర్, తుపాకుల ప్రసాద్, గోగుల తిరుపాల్, అమరావతి, శ్రీరామమూర్తి, భగవాందాస్, బాబురెడ్డి, పాలా మురళీ, దినేష్, సురేష్, బద్దెపూడి మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సహదేవరెడ్డి, జట్పీటీసీ స్వరూప, సర్పంచులు మునిరామ్, మనోహర్, నాయకులు లోకనాథరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాయుడు, బావాజీ, ఇర్షాద్, కదీర్ అహమ్మద్, గురుశంకర ప్రసాద్, మాదిగ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో వైయస్ఆర్ జయంతిని శనివారం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉగ్గుమూడి సంధ్య, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, సురుటుపల్లి పల్లికొండేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రవిరెడ్డి, వైస్ ఎంపీపీ మునికష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కంచన పుత్తూరు గురవయ్య, సచివాలయ కన్వీనర్ జయచంద్రనాయుడు, సాయినాయుడు, కుప్పయ్య, ప్రసాద్, రవి, మురళీ, శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ కోకన్వీనర్లు ప్రసాద్, పాల్, ఆనంద్, మండల కన్వీనర్లు హేమంత్, కో కన్వీనర్లు మునిరాజ, దశయ్య తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బీఎన్‌కండ్రిగ వైసీపీ మండల అధ్యక్షులు విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో వృద్ధులకు పాలు, పండ్లు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి, జేఏసీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచి వెంకటమ్మ, ఉప సర్పంచ్ కేఎం రాజ, సురుటపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, ఆలత్తూరు ఎంపీటీసీ కొగిల వరలక్ష్మి, ఎంపీటీసీ పుట్టయ్య, రమేష్, గిరిరెడ్డి, ధర్మయ్య, నాయకులు తులసి, వెంకటయ్య, శేఖర్, గిరి, లక్ష్మీ నాయుడు, నాగూర్‌నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, కోటేశ్వరరావు, ఆలతూరు, సచివాలయం కన్వీనర్లు చంద్రారెడ్డి, మణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొట్టంబేడు: మండలంలోని రాజీవ్ నగర్ జగనన్న కాలనీలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను వైయస్సార్ యువజన నాయకుడు కలవగుంట భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలనీలోని కూలీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శీను, రాజా, విజయ్, లోకేష్, చంద్ర, ప్రభాకర్ , హరి, జూమ్ లేషా, శేఖర్, రాజీవ్ నగర్ నాయకులు, కార్యకర్తలు, భరత్ యువసేన పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : జన హదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్ రాజశేఖర్‌రెడ్డి అని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. శనివారం డాక్టర్ వై.ఎస్.ఆర్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో ఉన్న దివంగత మహానేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు , రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనువాసులు, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని విజయ కుమార్, కోడూరు మీరారెడ్డి, నాసిన నాగులు, బట్ట గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం స్థానిక పాత టీవీఎస్ షోరూం, డీఆర్ మహల్ సర్కిల్ వద్ద డాక్టర్ వైఎస్ఆర్ ప్రజాప్రస్థానం సేవా ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పిసి రాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహంచారు. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఐదు వందల మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ ఎస్కే బాబు, 13వ డివిజన్ కార్పోరేటర్ ఆంజనేయులు, ట్రస్టు డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, ఎస్సీసెల్ స్టేట్‌మెంబర్ రాపూరి ప్రసాద్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు నల్లారి బాబు, డాక్టర్ రెడ్డెప్ప, బండి మధుసూదన్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి టౌన్: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూనగర్‌లోని పడమటి వైసీపీ కార్యాలయం వద్ద వైయస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వైసీపీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి , సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి , డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ , స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, యువజన విభాగం నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, వార్డు అధ్యక్షులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు..

కేవీబీపురం: కేవీబీపురంలో వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ మునిలక్ష్మీ, నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, జడ్పిటిసి మూర్తి మునియమ్మ, వైస్ ఎంపీపీ డేరాల శ్రీనివాస్ యాదవ్, సరస్వతి, ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ హరిబాబు, సర్పంచుల అధ్యక్షుడు రాము, గిరి, రామారావు, హరి, నాగయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో నిలిచిపోయారని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం నాయుడుపేట పాత బస్టాండ్ ఆవరణలోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డులో , వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రూ 2.25 కోట్లతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ భారత్ డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. శ్రీ చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్లు షేక్ రఫీ, జలదంకి వెంకటకష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుకుండ ధనలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయుడుపేట మండల జేసీఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్‌యాదవ్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంబాయి చెంచయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి, దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, షేక్ షబ్బీర్, కావేరి పాకం అశోక్ కుమార్, వైసీపీ నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున్ రెడ్డి, పాదర్తి హరినాద్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్, షేక్ రహంతుల్లా, మెస్ భాస్కర్ రెడ్డి, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గంధవల్లి సిద్దయ్య, ఏఎంసీ డైరెక్టర్ పట్టుకోట రఘు, హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు చేవూరు చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కోట: దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలు స్థానిక వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సచివాలయాల కో కన్వీనర్ షేక్‌మొభీన్ బాషా, చెందోడు వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, భాస్కర్, రజక నాయకులు కనుపూరు జగదీష్ తదితర వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

వెంకటగిరి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వెంకటగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని నేదురుమల్లి నివాసంలో, త్రిభుని సెంటర్, ఎమ్మార్వో ఆఫీస్ సర్కిల్‌లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్‌వీబీసీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే, వెంకటగిరి రాజా వెలుగోటి భాస్కర సాయికష్ణ యాచంద్ర, మాజీ ఆర్టీసీ ఛైర్మన్ చిలికం శంకర్ రెడ్డి, నెమలపూడి సురేష్ రెడ్డి, వైయస్సార్ పట్టణ అధ్యక్షుడు గుమ్మలపు ఢిల్లీ బాబు, జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్ పర్సన్ దొంతు శారద, వైఎస్ఆర్ సీనియర్ నాయకుడు చిట్టేటి హరికష్ణ, కోటేశ్వరరావు, కౌన్సిలర్లు కందాటి కళ్యాణి, పూజారి లక్ష్మి, వహీదా పాల్గొన్నారు.

రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 జయంతి సందర్భంగా రేణిగుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయురాలు పవిత్రారెడ్డి పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేష్, ఎంపీపీ కలవపాటి హరి ప్రసాద్‌రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ రసూల్, శుభాన్ రాజా, బొబ్బూరు పల్లి రెడ్డి, అబ్దుల్ ఖదీర్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్: పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ ప్రజల అభ్యున్నతి సంక్షేమ ఫలాలు అందించి వారి కోసమే పరితపించిన మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కొనియాడారు. శనివారం ఎస్వీ యూనివర్సిటీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ రామస్వామి, వెంకటేశ్వర్లు, వైసిపి అధ్యక్షుడు రఘురాం రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మురళీకష్ణారెడ్డి, నాగరాజు, టీచింగ్ అసోసియేషన్ సెక్రెటరీ ఐఎస్ కిషోర్, శివ శంకర్, ముని, నరేష్, ఎస్ హరిప్రసాద్, ఢిల్లీ ప్రసాద్, షేక్ జబిల్, పవన్ గౌతమ్, హేమచంద్, గౌతమ్ పాల్గొన్నారు.

దొరవారిసత్రం: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డిని మరువలేని మహనీయునిగా కొనియాడారు. దొరవారిసత్రం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు గోపాల్ రెడ్డి, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వేణు, బాగా మునుస్వామి నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఓజిలి: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రంలో సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, వైసీపీ సీనియర్ నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించారు. ఎస్.కే. కాజా, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ధర్మవరానికి చెందిన చేనేత దుకాణం నిర్వాహకులు గిరిరాజు, శశిల వద్ద నుంచి చీరలను కొన్న విజయవాడలోని ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ ను డబ్బులు చెల్లించమని అడగడంతో అతను గిరిరాజును డబ్బులు ఇస్తాను అని నమ్మబలికి మిద్దెపైకి తీసుకెళ్ళి దుస్తులు తీసి కొట్టారని, ఇంతటి దురాగతానికి పాల్పడిన అవినాష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎ. శంకర నారాయణకు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డిబాబు, చేనేత సంఘ నాయకులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. శనివారం తిరుపతి పద్మావతి అతిథి గృహంలోని బీసీ కమిషన్ ఛైర్మన్ ను కలిసి చిన్నరెడ్డిబాబు సంఘటనను వివరించారు. బీసీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చి చేనేత కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా
మయూరి శ్యామ్ యాదవ్



ప్రజాశక్తి-గూడూరు రూరల్: రోటరీ కోస్టల్ జోన్-2 (గూడూరు రోటరీ మెయిన్ క్లబ్, గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్, కోట రోటరీ క్లబ్, నాయుడుపేట రోటరీ క్లబ్, సూళ్లూరుపేట రోటరీ క్లబ్)కు 2023-24 సంవత్సరానికి గాను రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గ్‌లో రోటరీ డాక్టర్ శ్యామ్ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) ప్రమాణ స్వీకారం చేశారు. రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్, ఇన్స్టలేషన్ ఆఫీసర్ అనిరుధరాయ్ చౌదరి మయూరి శ్యామ్ యాదవ్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో 3160 డిస్ట్రిక్ట్ గవర్నర్ మాణిక్ ఎస్ పవర్, పీడీజీలు బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, కొణిదల మునిగిరీష్, భరత్ కుమార్ రెడ్డి, ఒమ్మిన సతీష్ బాబు, శ్రీరామ్ మూర్తి, చిన్నపరెడ్డి, మణిలాల్‌షా, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, గూడూరు రోటరీ మెయిన్ అధ్యక్షుడు రామకష్ణ స్వరూప్, కావలి రోటరీ అధ్యక్షుడు దినేష్, కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోస్టల్ సింహపురి జోన్ కోఆర్డినేటర్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

రైళ్లు నిలపాలని డీఆర్ఎంకు వినతి

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెండోడు రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలపాలని శనివారం గుంతకల్లు డీఆర్ఎం వెంకటరమణారెడ్డికి బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డిలు శనివారం వినతిపత్రం అందజేశారు. కృష్ణ, హౌరా ఎక్స్‌ప్రెస్ వెండోడు రైల్వేస్టేషన్‌లో నిలపాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రైల్వే బోర్డు నుంచి అనుమతులు వచ్చిన వెంటనే విండోడు రైల్వేస్టేషన్లో రైళ్లు నిలిపేలా ప్రత్యేకమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రైల్వే స్టేషన్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెందోటి సునీల్‌రెడ్డి, గున్నం భాస్కర్‌రెడ్డి, జయంపు, రాగిపాడు వజ్జవారిపాలెం హస్త కావెరి,పెండె రెడ్డిపల్లి పిగిలాం గ్రామ ప్రజలు హాజరయ్యారు

బావులూరి చెంగమ్మకు బొల్లినేని పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ దిగువ హరిజనవాడకు చెందిన బావులూరి చెంగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథంనాయుడు శనివారం ఆమెను పరామర్శించారు. ఎలాంటి అవసరం ఉన్నా తనకు వెంటనే ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు పాల్గొన్నారు.

దంతాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: దంతాల పరిశుభ్రతతో ఆరోగ్యం సాధ్యమవుతుందని డాక్టర్ జయప్రసాద్ పేర్కొన్నారు. జేపీ డెంటల్ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పుత్తూరులో ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. 100 మందికి పైగా దంత సమస్యలకు చికిత్సలు అందించారు. అధ్యక్షులు భాస్కర్‌రాజు, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ జయప్రసాద్, గౌరవ అధ్యక్షులు గుణశేఖర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ త్యాగరాజునాయుడు, విశ్రాంత విద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుప్పయ్య, రామలింగం, రమేష్, నిర్మలా జయ కుమారి, రామచంద్ర రాజు, రవికుమార్, చంద్రశేఖర్ వర్మ, గుణశేఖరవర్మ, చిరంజీవులు, మేకల సుబ్రమణ్యం, వెంకటకష్ణమనాయుడు, బాలసుబ్రమణ్యం, మార్టిన్, కష్ణయ్య, కృపా వరమ్మ, యుగంధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: రాహుల్ గాంధీపై మోడీ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీలు పంటా శ్రీనివాసులరెడ్డి, పూల చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం గూడూరులో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ కర్ణాటక రాష్ట్రంలో ఒక అంశంపై మాట్లాడితే నరేంద్ర మోడీ అధికారాన్ని ఉపయోగించి గుజరాత్ రాష్ట్రంలో కేసు నమోదు చేయించి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రభుత్వ గహాన్ని ఖాళీ చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మోడీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇకనైనా నరేంద్ర మోడీ ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. కార్యక్రమంలో బండి భాస్కరరెడ్డి, సుబ్బారావు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో యువతకు ఆహ్వానం

ప్రజాశక్తి-గూడూరు: నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొని లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేశారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం అదే స్ఫూర్తితో టీడీపీలోకి పలువురు యువత చేరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, అరవ శ్రీనివాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై ఆరోపణలు రుజువైతే జైలు

ప్రజాశక్తి-వెంకటగిరి: ఉపాధ్యాయుడిపై ఆరోపణలు రుజువైతే జైలు శిక్ష పడుతుందని.. తిరుపతి డీఎస్పీ కాటమరాజు తెలిపారు. శనివారం ఆయన వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని బంగారుపేట పాఠశాలలో బాలికపై ఉపాధ్యాయుడి వేధింపులపై విచారించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. విచారణలో వెంకటగిరి ఎస్సై నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి- దొరవారిసత్రం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కాన్పులు, రిజిస్టర్‌లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.